క్లుప్తంగా

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: మేజరు పంచాయతీ నరసన్నపేట పరిధిలోని తమ్మయ్యపేట స్కూల్ ఆవరణలో సరస్వతీదేవి విగ్రహాన్ని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య గురువారం ఆవిష్కరించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు, సౌకర్యాలను వివరించారు. అనంతరం నారాయణ, వండాన లక్ష్మణ, రామరాజు, జగ్గుబాబు వితరణ చేసిన నోట్‌బుక్స్, పెన్నులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ ఎస్.కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

నాబార్డు మేనేజర్‌గా తోలాపి వాసి



పప్పల రమేష్

పొందూరు: మండలంలోని తోలాపి గ్రామానికి చెందిన పప్పల రమేష్ నాబార్డులో ఆల్ ఇండియా కేటగిరీలో మేనేజర్‌గా ఉద్యోగం పొందారు. నాబార్డు ఫలితాలు ఈ నెల 21న విడుదలయ్యాయి. ఆల్ ఇండియా లెవెల్‌లో గ్రేడ్–ఏ పోస్టును దక్కించుకున్నారు. రమేష్ బీటెక్ పూర్తి చేశారు. గతంలో టీసీఎస్‌లో ఇంజినీర్‌గా పనిచేశారు. ప్రస్తుతం అమరావతిలోని ఆప్కాబ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారు. తండ్రి పప్పల హరి అప్పారావు పూసపాటిరేగలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. తల్లి విజయలక్ష్మి గృహిణి. రమేష్‌కు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల రామారావు, రిటైర్డ్ ఆర్‌ఐఓ దుంపల శ్యామలరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, జిల్లా ఏపీటీఎఫ్ కార్యదర్శి పప్పల తిరుమలరావు, తోలాపి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి



చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ సాంబశివరావు

ఎల్.ఎన్.పేట: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైన ఉందని ఎల్.ఎన్.పేట మజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకుడు శిమ్మ సాంబశివరావు అన్నారు. మండలంలోని గొట్టిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గ్రామస్తులకు తడి, పొడి సేరణ బుట్టలను గురువారం పంపిణీ చేశారు. ఇంటిలోని వ్యర్థాలను వీధుల్లో, డ్రైనేజీల్లో వేయకుండా ఈ బుట్టల్లో వేయాలన్నారు. మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో మన పరిసరాలను, వీధులను, గ్రామాన్ని అంతే శుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామ సర్పంచ్ వాన తవిటయ్య, కొమ్ముపలస వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్డి సీతారాం, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న వెంకటకృష్ణారావు, రాజారావు

పొందూరు: మండలంలోని గోరింట గ్రామంలో ఓటర్ల జాబితాపై అధికారులు విచారణ చేట్టాలని మండల సచివాలయ కన్వీనర్ బాడాన వెంకటకృష్ణారావు, గోరింట వైఎస్సార్‌సీపీ బూత్ లెవెల్ ఏజెంట్ కూన రాజారావు అన్నారు. గోరింట గ్రామంలో వీరు విలేకరులతో గురువారం మాట్లాడారు. గోరింట–129 బూత్‌లో సుమారు 30కి పైగా రెండు చొప్పున ఓట్లు ఉన్నాయని, వీటిపై గత రెండేళ్లుగా అధికారులను విచారణ చేయమని వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. గతంలో తొలగించిన 15 ఓట్లను మరలా చేర్చారని, వాటిపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను కోరారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సారవకోట: మండలంలో పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ శుక్రవారం శంకుస్థాన చేయనున్నారు. ఈ మేరకు పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ గురువారం ఒక ప్రకనటలో తెలిపారు. మాకివలస, గుమ్మపాడు, కోదడ్డపనస, సోమయ్యపేట, బొంగడిపేట, నవరపేట, పొప్పంగి, నవరకురిడింగి, బొంతు, మొదిలికొత్తూరు, కొత్తపేట, కూర్మనాథపురం, కొమ్మసరియాపల్లి, అన్నుపురం పంచాయతీల్లో జల్ జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు. అగుతుపురం గ్రామంలో ఇంటింటికి కుళాయిల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొనాలని కోరారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం



ఆమదాలవలస: వలంటీర్లను సత్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- రాష్ట్రం గర్వపడేలా వలంటీర్ వ్యవస్థ
- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

ఆమదాలవలస: రాష్ట్రం గర్వపడేలా వలంటీర్ వ్యవస్థ ఉందని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వలంటీర్లు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్ ఆమదాలవలస మండలం,మున్సిపాలిటీ పరిధిలోని వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ ఇంటి ముంగిటకే చేర్చే గురుతరమైన బాధ్యత వహించే వారధులు గ్రామ వలంటీర్లన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందిస్తున్నారన్నారు. కోవిడ్ వంటి కష్ట కాలంలో ప్రాణాలకు తెగించి సేవలందించాన్నారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ఉత్తమ పనితీరును కనబరుస్తున్న వలంటీర్లే 'మా బలం.. బలగం' అని అన్నారు. వలంటీర్ వ్యవస్థకు ఇతర రాష్ట్రాల్లో సైతం ప్రశంసలు వస్తున్నాయని, రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా అమలు చేయడం తథ్యమని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసే బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మున్సిపల్ మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోర చిన్నమనాయుడు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు, మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, మున్సిపల్ కమిషనర్ ఎం.రవి సుధాకర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం..

నరసన్నపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వలంటీర్లను గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో వలంటీర్లు ముఖ్యపాత్ర పోషించారన్నారు. ప్రతీ వలంటీర్ బాధ్యతగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో నిస్వార్థంగా సేవలు అందించారన్నారు. రానున్న రెండు నెలలూ వలంటీర్లు బాధ్యతగా పనిచేసి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అయితే వలంటీర్లకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 260 మంది వలంటీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు షేక్ బాబ్జీ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రొతు శంకరరావు, పార్టీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, రాజాపు అప్పన్న, చింతు రామారావు, సురంగి నర్సింగరావు, బార్ల వేణుగోపాలరావు, చీపురు కృష్ణమూర్తి, పాగోటి రాజారావు, చింతల వెంకటరమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట: వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, నాయకులు

సింహద్వారం నిర్మాణానికి భూమిపూజ



సింహద్వారానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ, పార్టీ నాయకులు

సారవకోట: మండలంలోని పెద్దలంబ పంచాయతీ నారాయణపురం గ్రామంలో గల రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సింహద్వారం నిర్మించేందుకు ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు గురువారం భూమిపూజ చేశారు. పెద్దలంబ గ్రామానికి చెందిన కొండాల బాలకృష్ణ ఆర్థిక సహాయంతో సింహద్వార నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుంచి రూ.3 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాలు అభివృద్ధికి ప్రజలు సహకరిస్తే మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చిన్నాల వెంకట సత్యనారాయణ, సర్పంచ్ గొంటి లక్ష్మణరావు, పార్టీ నాయకులు ఆంజనేయ ప్రసాద్, మురళి, బాధ్ర లక్ష్మీనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి పరీక్షలు నిర్వహించండి

పెద్దలంబలో కిడ్నీ వ్యాధితో పలువురు బాధపడుతున్నారని, ఇప్పటికే పలువురు మృతి చెందారని ఎంపీపీ దృష్టికి కొండాల బాలకృష్ణ తీసుకెళ్లారు. గ్రామంలోని నీటి వనరులను పరీక్షించాలన్నారు. దీనిపై ఎంపీపీ స్పందించారు. అధికారులతో మాట్లాడి నాలుగు రోజుల్లో గ్రామంలోని తాగునీటి వనరులకు పరీక్షలు చేయిస్తానని హామీ ఇచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పొందూరు: లోలుగు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఈఈ ఎస్.బయ్యన్నాయుడు గురువారం తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. లోలుగు, దళ్లిపేట, బురిడికంచరాం, నందివాడ, కేశవదాసుపురం, బాణాం పంచాయతీల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

24న ఆత్మీయ సమావేశం

ఆమదాలవలస: ఈ నెల 24న పట్టణంలో నిర్వహించనున్న శ్రీకాకుళం జిల్లా ఎమ్మార్పీఎస్ (మాదిగ దండోరా), ఉప కులాల అనుబంధ సంఘాల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సభకు మందకృష్ణ మాదిగ హాజరవుతారని, ఈ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు లోపింటి తేజేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షుడు లోపింటి నారాయణరావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సభ్యులు మురపాక కిరణ్, నవిరి గణేష్, నవిరి చిన్నారావు, కుర్మాన రాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

సరుబుజ్జిలి: మండలంలోని దకరవలస గ్రామంలో మంచినీటి బోరును సర్పంచ్ సురవరపు తిరుపతిరావు గురువారం బాగు చేయించారు. బోరు ఇటీవల పాడైంది. ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ బోరుకు మరమ్మతులు చేపట్టారు. తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మెలకువలు పాటించాలి

ఆమదాలవలస: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు భౌతికశాస్త్రంలోని కఠినమైన అంశాలను గెస్ట్ లెక్చరర్ బి.చంద్రమౌళికి గురువారం వివరించారు. పరీక్షల్లో అతి సులువుగా రాసి మంచి మార్కులు సంపాదించే మెలకువలను తెలియజేశారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్‌గా చంద్రమౌళి పనిచేస్తున్నారు. గెస్ట్ లెక్చరర్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సత్కరించారు.

పరీక్షల్లో ఒత్తిడికి గురికావద్దు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నారాయణస్వామి

నరసన్నపేట: ఇంటర్మీడియెట్ పరీక్షలు సమీపిస్తున్నాయని, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ఉండాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.నారాయణస్వామి అన్నారు. ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చన్నారు. జీవితంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఇంటర్లో మంచి మార్కులు సాధించాలన్నారు. తగినంత విశ్రాంతి, ఆహార నియమాలు పాటించడం ద్వారా ఒత్తిడి నుంచి బయటపడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.సత్యనారాయణ, అప్పన్న, మల్లేసు, సోమశేఖర్, ఆనందరావు, లక్ష్మీనారాయణ, హరిప్రసాద్, లైబ్రేరియన్ వదనగిరి తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఫలితాలు సాధించాలి



విద్యార్థినులకు సూచనలిస్తున్న ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్

హిరమండలం: పదో తరగతి, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధనకు కృషిచేయాలని జిల్లా సర్వశిక్ష అభియాన్ ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్ పి.జనార్దనరావు అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం పరిశీలించారు. విద్యాలయ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్దనరావు మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థినుల పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. సబ్జెక్టుల వారీగా రివిజన్ చేస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. శుక్రవారం నుంచి పదో తరగతి విద్యార్థినులకు నిర్వహించనున్న ప్రీ ఫైనల్ పరీక్షల ద్వారా వారి స్థాయిని గుర్తించువచ్చన్నారు. ఎంఈఓ కె.రాంబాబు, కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణి ఉన్నారు.

ఉల్లాసంగా .. ఉత్సాహంగా



సారవకోట: డాన్స్ చేస్తున్న విద్యార్థులు



కొత్తూరు: డాన్స్ చేస్తున్న విద్యార్థినులు

సారవకోట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సభ గురువారం సందడిగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్‌తోపాటు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు ఎలా సిద్ధంగా కావాలి, ఇంటర్మీడియెట్ తరువాత ఏయే కోర్సులు చేయాలో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

కొత్తూరు జీజే కాలేజీలో..

కొత్తూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోల కార్యక్రమం గురువారం ఉత్సాహంగా సాగింది. జానపద, సినీ గీతాలకు విద్యార్థులు చేసిన డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎద్దు గోపాలదాసునాయుడు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియెట్ కీలకమన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలన్నారు. ఎంఈఓలు ఎ.గోవిందరావు, ఎస్.శ్రీనివాసరావు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గోవిందరావు, కాలేజీ కమిటీ చైర్‌పర్సన్ సారిపల్లి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలి

నరసన్నపేట: మండలంలోని జగనన్న కాలనీల ఇళ్ల పట్టాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్లు ప్రక్రియపూర్తి చేయాలని తహసీల్దార్ పి.కనకారావు అన్నారు. మండలంలోని 1,537 ఇళ్ల పట్టాలు ఉంటే ఇంకా 91 ఇళ్ల పట్టాల రిజిస్ట్రేన్లు చేయాల్సి ఉందన్నారు. నరసన్నపేట–1 సచివాలయాన్ని గురువారం తనిఖీ చేసి రిజిస్ట్రేషన్ల ప్రక్రియపై ఆరా తీశారు. ఒకటి, రెండు రోజుల్లో పూర్తిచేయాలని డిజిటల్ అసిస్టెంట్‌కు సూచించారు. సచివాలయ స్విబంది పనితీరుపై ఆరా తీశారు. సర్పంచ్ బూరల్లి శంకర్, ఈఓ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: జగన్న కాలనీ ఇళ్ల పట్టాలు పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ చేయించాలని ఎంపీడీఓ కె.వెంకన్నబాబు సెక్రటరీలకు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కార్డులు శత శాతం పంపిణీ చేసి ఈకేవైసీ చేయించాలన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయించాలని, మండలంలోని 18 గ్రామ సచివాలయ పరిధిలోని ఇళ్ల రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలన్నారు. సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, ఈఓపీఆర్డీ కృష్ణారావు, ఈఓ కూర్మారావు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పాతపట్నం: కాపుగోపాలపురంలో సౌకర్యాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసాదరావు



హిరమండలం: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సుధాకర్

పాతపట్నం: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వై.ఎస్.వి.వి.ప్రసాదరావు గురువారం పరిశీలించారు. పాతపట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రభుత్వ మోడల్ పాఠశాల, కొత్తగా మంజూరు చేసిన కాపుగోపాలపురం గ్రామంలోని ఎంపీపీ పాఠశాల (పోలింగ్ కేంద్రం) పోలింగ్ కేంద్రాల్లోని విద్యుత్ సౌకర్యం, గదులు, ఇతర వసతులు పరిశీలించారు. మార్పులు, చెర్పులు ఉంటే చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆర్ఐ భువన్‌కుమార్, వీఆర్వోలు పార్థసారథి, రోజా రమణి ఉన్నారు.

హిరమండలంలో..

హిరమండలం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తహసీల్దార్ బి.సుధాకర్ తెలిపారు. కొమనాపల్లి, రుగడ, గొట్ట, చొర్లంగి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంప్‌లు, కిటికీలు, తలుపులు, లైట్లు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్' పేదలకు వరం



బూర్జ: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రోజా



జలుమూరు: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న మెడికల్ అధికారి శ్రీకాంత్

బూర్జ: ఫ్యామిలీ డాక్టర్ విధానం మారుమూల గ్రామాల రోగులకు వరం లాంటిదని గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.రోజా అన్నారు. తోటవాడ గ్రామ సచివాలయం పరిధిలోని కొమ్మువలసలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు రోగులకు తనిఖీలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం..

జలుమూరు: ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటి వద్దకే వైద్యం అందుతుందని జలుమూరు మెడికల్ అధికారి తాడేల శ్రీకాంత్ అన్నారు. చిన్నదూగాంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గృహాలకు మరింత నాణ్యమైన విద్యుత్



కోమర్తి వద్ద విద్యుత్ స్తంభాల ఏర్పాటును పరిశీలిస్తున్న డీఈ జగదీశ్వరావు

నరసన్నపేట: మండలంలోని దేవాది, ఉర్లాం విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న 17,259 విద్యుత్ మీటర్లుకు 593 ట్రాన్స్ ఫార్మర్ల ద్వారా మార్చి నుంచి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీఈపీడీసీఎల్ కన్‌స్ట్రక్షన్ డీఈ కె.ఎస్.జగదీశ్ అన్నారు. కోమర్తి–ఉర్లాం మధ్య ప్రత్యేకంగా విద్యుత్ స్తంభాలు వేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌డీఎస్ఎస్ పథకంలో భాగంగా ఈ పనులు చేపడుతున్నామన్నారు. వ్యవసాయానికి, గృహాలకు ఇచ్చే విద్యుత్‌ను వేర్వేరుగా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. దీంతో అటు వ్యవసాయానికి ఇటు గృహాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడనుందన్నారు. కోమర్తి వద్ద నిర్వహిస్తున్న పనులను గురువారం పరిశీలించారు. ఈ నెలాఖరుకల్లా ఈ పనులు పూర్తవుతాయని, మార్చి నుంచి విద్యుత్ సరఫరా మెరుగుపడనుందన్నారు. డీఈ వెంట ఏఈ కె.విజయదుర్గ, ఉర్లాం ఇన్‌చార్జి ఏఈ పల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వలంటీర్లు

ఎల్.ఎన్.పేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పలువురు పలువురు గ్రామ వలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు. శ్యామలాపురం వంశధార పునరావాస కాలనీలో సీఎం జగన్ చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. వలంటీర్లకు వరుసగా నాలుగేళ్లపాటు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర నగదు పురస్కారాలను అందించి సత్కరించడం గొప్ప విషయమన్నారు. కరోనా వంటి కష్ట కాలంలో ప్రాణాలను సైతం లేక్క చేయకుండా సేవలు అందించామన్నారు. వలంటీర్ల సంఘ నాయకుడు బాణాల దాలిరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని కుటుంబానికి పరామర్శ



భరణికోటలో నందిని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: మండలంలోని భరణికోట గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థిని సి.హెచ్.నందిని బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ఆ గ్రామానికి వెళ్లి నందిని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విద్యార్థిని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లి యోగిని గొప్పిలి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో భరణికోట సర్పంచ్ నీలమ్మ, పార్టీ నాయకులు బైపోతు ఉదయ్‌కుమార్, బమ్మిడి ఖగేశ్వరరావు, కరజాడ పీహెచ్‌సీ వైద్యులు శివకుమార్, వైద్య సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.